తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
20 నవంబర్ 2025
పేజీలు : 08



# డబుల్ బెడ్రూం ఇండ్లలో అనర్హులకు నో ఛాన్స్

- 409 మంది పేదలను గుర్తించి పారదర్శకంగా పంపిణీ
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): అర్హులైన నిరుపేదలను గుర్తించి పారదర్శకంగా 409 మందికి డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో భాస్కరగడ్డ వద్ద నిర్మించిన 416 రెండుపడకల ఇళ్లకు 409 మంది లబ్ధిదారుల ఎంపికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లక్కీడ్రా నిర్వహించి పేదలకు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇళ్లు అందించాలనే దృఢ సంకల్పంతో అర్హులైన లబ్ధిదారుకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒత్తిడులకు లొంగకుండా ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడకల ఇళ్లను అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఈ నియోజక వర్గంలో ఇళ్ల నిర్మాణాలు మొదలెట్టి మధ్యలో వదిలేసిన 1800 ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ప్రత్యేక అనుమతితో సుమారు 170 కోట్ల రూపాయల నిధులతో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి స్థాయిలో నిర్మించి అందచేస్తామని తెలిపారు. ఇంకా నిధులు అవసరమైతే డియంఎఫ్టి నిధుల ద్వారా పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి నాలుగు దశలలో విచారణ చేపట్టిన తరువాతనే పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. 408 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో 390 మందికి కేటాయించామని, 13 మంది గైర్హాజరయ్యారని, ఇద్దరిని అనర్హులుగా గుర్తించామని, ముగ్గురు మరణించారని తెలిపారు. ఇండ్లు నిర్మాణం జరిగి సంవత్సరాలు గడుస్తున్నందున అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సరఫరా, ఇతరత్రా పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశంలో ఐక్యత

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశంలో నేటికీ ఐక్యత ఉందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో కేంద్ర యువజన సర్వీసులు క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్‌ప150 ఐక్యత పాదయాత్రను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కుమనిషి మిగతా 9లో..




# వృద్ధుల పట్ల అభిమానం, ఆదరణ చూపాలి

- ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

వరంగల్ ప్రతినిధి, నవంబర్ 19 (జనం సాక్షి): వృద్ధుల పట్ల అభిమానం చూపించి వారి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపడుతూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఆదరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. బుధవారం వరంగల్ కలెక్టరేట్లు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాస్థాయి అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వేడుకలు జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సత్య శారద హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వయోవృద్ధులను ఉద్దేశించి ఈ వయసులో ఎవరు అసహనానికి గురి కావద్దని కుటుంబంలో మరియు సమాజంలో ఉత్సాహంగా వారి సేవలను అందించాలని కోరారు. అలాగే వృద్ధుల పట్ల ఆరోగ్యవంతమైన, విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడం కోసం ఈ తరం పిల్లలకి వయోవృద్ధుల అనుభవాలని అందించాలని, జిల్లాలో పైలట్ గా చేస్తున్న స్ఫూర్తి కార్యక్రమం గురించి వివరిస్తూ ఆసక్తి కలిగిన వయోవృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి జీవిత పాఠాలను పిల్లలకి అందివ్వాలని కోరారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో దరఖాస్తులు ఎక్కువగా ఉండడంతో వయోవృద్ధుల కొరకు ప్రత్యేకంగా ఒకరోజు ప్రజావాణి నిర్వహిస్తున్నామని, అట్టి రోజును వయోవృద్ధులు వినియోగించుకోవాలని మిగతా 9లో..



# కలెక్టర్‌కు మంత్రి వివేక్ సన్మానం

మంచిర్యాల ప్రతినిధి (జనంసాక్షి) : మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ రాష్ట్రపతి చేతుల మీదుగా జల్ సంచయ్ జన్ భాగిదారి నేషనల్ అవార్డు 2025 అందుకున్న సందర్భంగా కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కలెక్టర్‌ను సన్మానించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎంపీడీవో కార్యాలయంలో చెన్నూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృధి పనులపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ చెన్నూరు నియోజక వర్గంలో జరుగుతున్న అభివృధి పనులపై పురోగతి, ఇంకా జరగాల్సిన పనులపై మంత్రి వివేక్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులే

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు
- వరంగల్ చేరుకున్న సిపిఐ బస్సు జాతా
- నగరంలో సీపీఐ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ




వరంగల్ ఎంజీఎం, నవంబర్ 19(జనంసాక్షి): దేశంలో రానున్న రోజులలో మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. సీపీఐ శతవసంతాల సందర్భంగా జోటేఘాట్ నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు జాత బుధవారం వరంగల్ జిల్లాలోకి ప్రవేశించింది. ఈ బస్సు జాత బృందం గా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ రాష్ట్ర సమితి సభ్యులు మారుపాక అనిల్ మణికంఠ రెడ్డి మణికంఠ రెడ్డి ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ మరియు వారి బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని ములుగు రోడ్ నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా అధ్యక్షతన పోచమ్మ మైదాన్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల దేశంలో అనేక రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించడంలో చతికిల పడిందని అన్నారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని అన్నారు. భారత దేశంలో మావోయిస్టులు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం అన్న తమ పంథాను వీడి ప్రజాస్వామ్య ఉద్యమాలలో కమ్యూనిస్టులతో కలిసి రావాలని అన్నారు. దేశంలో చీలిపోయిన కమ్యూనిస్టులు సైతం ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శిలు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి ,అక్క పెల్లి రమేష్, బుస్స రవీంధర్ సంఘీ ఏలేంధర్, తోట చంద్రకళ, కందిక చెన్నకేశవులు, వీరగోని శంకరయ్య, జిల్లా సమితి సభ్యులు ఓర్సు రాజు, ల్యాదెళ్ల శరత్, ఎండి అక్బర్ పాషా, సుంకరి భవాని, యాకాంబ్ర చారి, తాళ్లపల్లి రాహేలా, తాళ్లపల్లి జాన్ పాల్, జన్ను రవి, పరికరాల రమేష్, సుధీర్ చిట్యాల సువర్ణ, ఇనుగాల శ్వేత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ

**సారంగాపూర్, నవంబర్ 19 (జనంసాక్షి):** ఇందిరమ్మ కోటి చీరల పంపిణీకి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర మహిళలకు ఇందిరా మహిళాశక్తి పేరిట.. ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. సారంగాపూర్ మండల కేంద్రం కౌట్లబి గ్రామంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సేల్ అధ్యక్షులు ఆట్ల పోతారెడ్డి ఆధ్వర్యంలో 36 మంది ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు మొదటగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ప్రతి మహిళకు చీరలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. గ్రామంలో పట్టణంలో దేశానికి మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. రెండు దశల్లో కార్యక్రమం జరగనుండగా.. మొదటి దశలో నేటి నుంచి డిసెంబర్ 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో పంపిణీ చేయనున్నారు. సిరిసిల్ల చేనేత కార్మికులు 55 లక్షల చీరలను సిద్ధం చేయగా.. మరో 5 



లక్షల చీరలు త్వరలో పూర్తి కానున్నాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ వెంబడి రాజేశ్వర్, నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్ల రెడ్డి, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లోజి నరసయ్య మెట్టు శేఖర్, నవీన్ రెడ్డి అడ్వకేట్, స్వదేశీ పరికిపండ్ల ,ఆడెల్లి డైరెక్టర్ బట్టు భోజన్న, మాజీ సర్పంచ్ అట్ల యశోద, ఉప సర్పంచ్ బట్టు సాయన్న, రేగుంట గంగాధర్, బాబు, భూమన్న,పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ



**చెన్నారావుపేట, నవంబర్ 19 (జనంసాక్షి):** విద్యార్థినిలకు శానిటరీ ప్యాడ్స్ ను మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ పంపిణీ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిభా పాఠశాలలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నారీ మహిళ ఆరోగ్య సంకల్పం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా ఇన్చార్జి ప్రిన్సిపాల్ తేజస్విని, వరంగల్ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ మమత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పద్మాబాయి, కార్యదర్శి కర్ర మాలతి రెడ్డి, జిల్లా కార్యదర్శి నూనె పద్మ, నెక్కొండ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తాడిపత్రి నాగేంద్రమ్మ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష, నర్సంపేట పట్టణ అధ్యక్షురాలు ధోని కీర్తన, దేశిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి



**బచ్చన్నపేట నవంబర్ 19 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ హరిబాబు గౌడ్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలొ మాజీ ప్రధాని ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్న ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ భారత దేశం లో పేద బడుగు బలహీన మైనారిటీ వర్గాల అభివృద్ధికి చేశారని భూమి లేని పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మదే అన్నారు. బ్యాంకులను జాతీయం చేసి ఇళ్ళు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించిందని ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య.సిద్దులగుట్ట చైర్మన్ మల్లారెడ్డి. ఇజ్జగిరి రాములు. ఎల్లారెడ్డి.రామకృష్ణ. నీల రమేష్.నిమ్మ కరుణాకర్ రెడ్డి. యాకూబ్ పాషా. రమేష్ రెడ్డి. బొమ్మెన రాజయ్య.అల్వాల రమేష్.చెరుకూరి శ్రీనివాస్. గిద్దల రమేష్ . బొమ్మెన రాజయ్య, శివ రాములు. లక్ష్మయ్య. అంబాల ఆగయ్య. జంగిలి సామి. నిమ్మ కరుణాకర్ రెడ్డి.వేణు వందన, గుర్రం బాలరాజ్, జంగిడి సిద్ధులు. దతరపు నరేష్, ప్రకాష్, సిద్ధిరములు, శ్రీధర్ రెడ్డీ, సోషల్ మీడియా కనకరాజ్. నాగరాజు. మోహన్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి, నవంబర్ 19 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన మండల మైనార్టీ నాయకులు ఎండి అబ్బసాలి తల్లి, జిల్లా పరిషత్ కో- ఆప్షన్ మాజీ సభ్యుడు. ఎండి. మదర్ నానమ్మ, ఎండి, రహిమత్ బి, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్, హనుమాన్ల ఝాన్సీ రెడ్డి. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామంలో వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన మజ్జిగ రమేష్. సోమనారాయణ. బండి పెల్లి ఉప్పలయ్య కుటుంబాలను ఝాన్సీ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ. మండల అధ్యక్షులు గిరగాని కుమార్, చిట్యాల ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల- భాస్కర్, నాయకులు వీరమనేని యాకాంతరావు, జలగం కుమార్. కమ్మగాని నాగయ్య. పన్నీరు వెంకన్న. మొలుగూరి యాకయ్య. గాదపాక భాస్కర్. గిలకత్తుల సుధాకర్. మజ్జిగ కొమురయ్య . గూడ యాదగిరి. చిలివేరి మహేందర్. ఉన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



**చెన్నారావుపేట, నవంబర్ 19 (జనంసాక్షి):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. బుధవారం చెన్నారావుపేట సొసైటీ పరిధిలోని చెన్నారావుపేట, అక్కల్ చెడ, పాత ముగ్దుంపురం, కోనాపురం, జోజిపేట నారాయణ తండా గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సన్న ధాన్యానికి క్వింటాల్ కు రూ.500 బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే ముందు తేమ, తాలు లేకుండా చూసుకొని దాన్యం కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటీ పర్సన్ ఇంచార్జి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయ భాస్కర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, గుగులోతు ఈర్య నాయక్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, పులిశేరు రాజేందర్, సీఈవో చిట్టె రవి, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**నల్లబెల్లి, నవంబర్ 19 (జనంసాక్షి) :** రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని నారక్కపేట, మేడపల్లి, రాంపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొలుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, సాదరణ రకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం రేవంత్ సర్కారు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్త్రారి శేఖర్, ఏపీఎం సుధాకర్, నాయకులు పోగుల కుమారస్వామి, వద్లూరి రమేష్, పురుషోత్తం సురేష్,ఎంబాడి కరుణాకర్, ఎస్ఆర్పి సిద్ధ రాధిక, మహిళలు పాల్గొన్నారు.



## గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### ప్రారంభించిన అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి



**చెన్నారావుపేట, నవంబర్ 19 (జనంసాక్షి):** గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి ప్రారంభించారు. అమీనాబాద్ సొసైటీ పరిధిలోని అమీనాబాద్, పాపయ్యపేట, ఎల్లాయగూడెం, భోజేరువు, తిమ్మరాయిన్ పహాడ్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాలలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరతో పాటు బోనస్ ను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, సొసైటీ సీఈవో పులి రమేష్, సొసైటీ డైరెక్టర్లు, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్



**చెన్నారావుపేట, నవంబర్ 19 (జనంసాక్షి):** ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరత్న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రపంచ స్థాయినేతగా ఎదిగి ఉక్కు మహిళగా పేరు చరిత్రలో లికించుకున్న ఇందిరా గాంధీ "గరీబి హటావో" నినాదాన్ని దేశమంతా ప్రచారం చేసి పేదలను ఐక్యం చేసి పేదరికాన్ని తరిమి కొట్టాలని అసమాన పోరాటం చేసిన యోధురాలు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతేడి వీరారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, నన్నెబోయిన రమేష్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

**మహా ముత్తారం నవంబర్ 19 (జనంసాక్షి):** ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. బుధవారం రాష్ట్ర ఐటి.ఈసి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు సూచన మేరకు మహా ముత్తారం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలోభారతరత్న, ఉక్కు మహిళ, తొలి మహిళా ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు నాయకులు మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గాంధీ దేశ తొలి మహిళా ప్రధాని గా, కేంద్ర మంత్రి గా, పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకురాలు గా, అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గా శ్రీమతి ఇందిరా గాంధీ భారత దేశ ప్రజలకు అనేక సేవలను అందించారని కాంగ్రెస్ పార్టీ బలోపేతాని కోసం ఎంతగానో కృషి చేయడం జరిగిందని అన్నారు.బ్యాంకుల జాతీయ కరణచేసి ప్రజలకు లావాదేవీల సదుపాయం కల్పించడం జరిగింది, రాజభరణాల రద్దు చేయడం భూ సంస్కరణ తో భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ ద్వారా భూమిని అందించడం జరిగిందని అన్నారు. గరీబి హఠావో నినాదంతోటి ఈ దేశంలో ఉన్నటువంటి పేదరిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరికి కూడు గూడు గుడ్డ అందించడం కోసం వారు ఎంతగానో తోడ్పడడం జరిగిందనీ అన్నారు.20 సూత్రాల ప్రణాళిక ద్వారా వారు దేశ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగింది అను పరీక్షలు నిర్వహించి శత్రుదేశాలను గడగడ లాడించడం జరిగిందని, పాకిస్తాన్ పైన యుద్ధాన్ని ప్రకటించి పాకిస్తాన్ ను ఓడించి తూర్పు పాకిస్తాన్ విభజించి బంగ్లాదేశ్ ఏర్పాటుకు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.ఆ మహనీయురాలు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం గూడులేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను కల్పించి గూడు కట్టించడం జరుగుతుందని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించి కూడు కల్పించడం జరిగిందని వారు తెలిపారు.మన ప్రియతమ నాయకులు శ్రీధర్ బాబు గారు మరియు శ్రీను బాబు గారి నాయకత్వంలో శ్రీమతి ఇందిరా గాంధీ గారి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మంథని నియోజకవర్గం అభివృద్ధి కోసం పని చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కాలేశ్వర దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, డైరెక్టర్ పగే రాజయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, మాహ ముత్తారం యూత్ టౌన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ దామరకుంట తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్క బాబు, చీటూరి అశోక్, ముక్కెర శ్రీను, గడ్డం వెంకట్రాజం, గుండాల మహేందర్,గావిడి రాజయ్య, పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థుల ప్రతిజ్ఞ



**ఖానాపూర్ నవంబర్ 18 (జనంసాక్షి):** నియోజకవర్గ కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం అధ్యాపక బృందం విద్యార్థులచే ఈ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ఈ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగంతో చేకూరే నష్టాల గురించి వివరించారు. అలాగే సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థి జీవితం కొనసాగాలని చెడు వీడి మంచి వైపు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



**నడికూడ, నవంబర్ 19 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించిందనీ,భారతదేశంలోని బ్రిటిష్ పరిపాలనలో ఝాన్సీకి రాణీ గా ప్రసిద్ధికెక్కినదనీ, భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, అంగన్వాడి టీచర్ భీముడు లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాడిచర్ల చెరువు మరమ్మతు పనులు ప్రారంభం



**మల్హార్, నవంబర్ 19(జనంసాక్షి):** గ్రామస్తులు, రైతుల అభ్యర్థన మేరకు తాడిచర్ల,మల్లారం చెరువు మరమ్మత్తు పనులను ప్రారంభించారు.గత కొద్ది రోజుల క్రితం మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన పలువురు రైతులు చెరువు మరమ్మత్తు పనులు చేపట్టాలని తాడిచర్లలో బొగ్గు నిక్షేపాలు వెలికితీస్తున్న ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.వెంటనే స్పందించి చెరువు కట్ట పనులు చెయ్యాలి అనే ఆదేశాల మేరకు చెరువు కట్ట మరమ్మత్తు పనులు వేగంగా సాగుతున్నాయి. చెరువు కట్ట పై ఉన్న తుమ్మ చెట్లను తొలగించారు.కట్టపై రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించనున్నారు. పనులు వేగంగా చేపట్టడం పట్ల గ్రామస్తులు, రైతులు ఏఎమ్మార్ వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనం సతీష్,కుంట సదానందం,పుప్పాల రాజు,తీర్రి అశోక్, మేనం శ్రీనివాస్,మేనం ఆగయ్య,కోట దేవేందర్,రేపాల శంకర్,మేనం రాకేష్, రెపాల రమేష్,ఏఎమ్మార్ వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో టీఆర్పీ నేతల నిరసన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి క్యాబినెట్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ తరుపున 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పడం జరిగిందని, కాని ఇప్పుడు జరగబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాలకు అన్ని పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి, కేంద్రంతో బీసీ రిజర్వేషన్లపై మాట్లాడి షెడ్యూల్ 9 లో చేర్చడం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. దానికి మద్దతుగా అన్ని పార్టీలు కూడా ద్వంద వైఖరి వీడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. బీసీలకు జరుగుతున్న అన్యాయం, విద్య, ఉద్యోగ, వ్యాపార అన్ని రంగాలలో దామాషా ప్రకారం దక్కవలసిన వాటి కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ప్రజలందరు బీసీ వ్యతిరేక పార్టీలను బొంద పెట్టవలసినటువంటి అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, గండు కరుణాకర్, తీన్మార్ జై అశోక్, శ్రీకాంత్, కిరణ్ పాల్గొన్నారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో బాలకిషన్



**గంగారం నవంబర్ 19 (జనంసాక్షి):** గంగారం మండలంలోని కాటినగరం గ్రామ ంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గంగారం మండల ఎమ్మార్వో బాలకిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర మొక్కజొన్నకు 2400, వరికి 2025-26 ఖరీఫ్ కు సాధారణ వరి క్వింటాలుకు ?2,369 మరియు గ్రేడ్-A వరి క్వింటాలుకు ?2,389 పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏఈఓ కిషోర్, స్కూల్ సెంటర్ ఇన్చార్జ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్



**బెల్లంపల్లి, నవంబర్ 18, (జనంసాక్షి):** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని వారు పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, భీమన్న, వెంకటేష్ దాతలు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్న దానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

## నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు

**టేకుమట్ల నవంబర్ 19 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన అందే ఓదెలు బోయిని శ్రీనివాస్ అనే రైతులు వసుంధర అనే రకం మిర్చి విత్తనాలు దుబ్యాల గ్రామంలోని ఓ ఫర్టిలైజర్ షాప్ యజమాని రైతులకు మాయమాటలు చెప్పి విత్తనాలు ఇచ్చాడు రైతులు మిర్చి తోటనాటి ఇప్పటికి రెండు నెలలు గడిచిన ఒక చెట్టుకు కాయ పూత లేదు మిర్చి తోట మొత్తం ఎండిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు ఇచ్చిన ఫర్టిలైజర్ షాప్ యజమానిని రైతులు అడగగా ఇంకా 15 రోజుల వరకు కాపుకు వస్తుందని ఇప్పటి కూడా మాయమాటలు చెప్పుతూ మమ్మల్ని మభ్యపెడుతున్నాడని రైతులు ఓదెలు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని వ్యవసాయ అధికారులు ఇప్పటికైనా స్పందించి నకిలీ విత్తనాలు సరఫరా చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకొని మాకు పంట నష్టపరిహారం చెల్లించాలని వారు అన్నారు. ఈ నకిలీ విత్తనదారులు రైతులను నిలువెల్ల ముంచారని మాకు జరిగిన నష్టపరిహారం మాకు ఇచ్చే విధంగా మండలంలోని వ్యవసాయ అధికారులు స్థానిక ఎమ్మెల్యే అందరూ మాకు న్యాయం చేయాలని వారు కోరారు. పంట పరిశీలనలో రైతులు ఉటిపెల్లి శ్రీనివాస్ పురెళ్ళ రవీందర్ దామరనేని సంపత్ రావు పాల్గొన్నారు.

# వయో వృద్ధులను గౌరవించాలి

## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దిలీప్ కుమార్ నాయక్



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):కుటుంబ పెద్దలు ఎలా తీర్చిదిద్దితే ఆయా కుటుంబాల్లోని మనుషులు అలా తయారవుతారని, వయో వృద్ధులను గౌరవించాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సబ్ కోర్టు ప్రాంగణంలో బుధవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం, వారి సంక్షేమం అనే అనే అంశం మీద జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తల్లిదండ్రులను వేధించేవారికి ఆస్తులపై హక్కు ఉండదని జడ్జి పేర్కొన్నారు. సంప్రదాయ బద్దంగా, విలువలతో జీవించి ముందు తరాలవారికి నేర్పించినప్పుడే కుటుంబాలు బాగుంటాయని అన్నారు. పెద్దలను గౌరవించే సంస్కృతి పెరుగుతుందని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన పథకాలు వారికి చెందే విధంగా కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారికి, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ అధికారికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ అక్షయ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కమ్మరిగూడెం గ్రామం లో నూతన అంగన్వాడీ భవనం నిర్మించాలి

### జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర



**నూగూర్ వెంకటాపురం నవంబర్ 19(జనం సాక్షి):**-వెంకటాపురం మండలం కమ్మరిగూడెం గ్రామంలో నూతన అంగన్వాడి భవనం నిర్మించాలనిజి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొరఅన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కమ్మరిగూడెం గ్రామంలో జి.ఎస్.పి ముఖ్య కార్యకర్తల సమావేశం నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ బెస్త గూడెం గ్రామపంచాయతీ కమ్మరిగూడెం గ్రామంలో అంగనవాడి నూతన భవనం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్న పిల్లలకు అంగనవాడి భవనం లేక చిన్నారులు చాలా ఇబ్బంది పడుతున్నారనిఅన్నారు. అద్దె రూములో చిన్న పిల్లలకు బాలింతలకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి నూతన అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించాలని ములుగు జిల్లా జిల్లా కలెక్టర్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను.ఈ సందర్భంగా కోరారు.అలాగే బెస్త గూడెం అంగన్వాడి కేంద్రాన్ని మరమ్మతులు చేయాలని ఆయన కోరారు. బెస్త గూడెం అంగనవాడి భవనం అంతా భవనాని మరమ్మతులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో అంగనవాడి కేంద్రాలు లేక అనేక రకములుగా చిన్నారులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాగరాజు అనీల్ వంశి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హేమాచలుడిని దర్శించుకున్న మాజీ కేంద్రమంత్రి



**మంగపేట నవంబర్ 19(జనం సాక్షి)**మండలంలో మల్లూరు క్షేత్రంపై కొలువుదీరిన శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బుధవారం స్వామి వారి, అమ్మవార్లను దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ. ఆయన కు ముందుగా ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన చింతామణి జలపాతం వద్ద పుణ్యాస్నానం ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారి పేరు మీద అర్చన చేసి స్వామివారి విశిష్టత వివరించి పువ్వులతో ఆశీర్వచనం చేసి స్వామి వారి శేషావస్త్రాలను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ అర్చకులు కారంపూడి పవనా కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ, ఆలయ సిబ్బంది సీతారాములు, సుధీర్ , అజయ్, గణేష్, నవీన్, లక్ష్మీనారాయణ, నాగార్జున్, మహేష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, నవంబర్ 19, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 373వ సారి దాత నలిమెల అఖిరవర్ధన్ రెండవ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు నలిమెల రజిత - వెంకటేష్ దంపతుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత నలిమెల రజిత - వెంకటేష్, కుటుంబ సభ్యులు, జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, సహాయ కార్యదర్శులు బియ్యాల గణేష్, ఆడే సురేందర్, కార్యవర్గ సభ్యులు బిమిని కనకయ్య, సంఘర్స్ సంతోష్ కుమార్, నిచ్చకోల గురుస్వామి, బోనాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ భూములపై పూర్తి హక్కుదారులు మాకే



**గంగారం నవంబర్ 19 (జనం సాక్షి)**భారత రాజ్యాంగం గుర్తించిన 5 వ షెడ్యూల్ భూభాగం లో పూర్తి హక్కు దారులు ఆదివాసీలే అని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బజిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకట రత్నం అన్నారు.తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ జల్ జంగిల్ జమన్,మావ నాటే -మావ రాజ్,ఆదివాసీ ప్రజల స్వేచ్ఛ స్వాత్రంతం కోసం ఎందరో ఆదివాసీలు పోరాటం చేసి అమరులు అయ్యారు. ఈ దేశానికి స్వాత్రంతం వచ్చి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చాక ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు కల్పిస్తూ భారత రాజ్యాంగం 5,6 షెడ్యూళ్లను ఏర్పాటు చేసి ఆదివాసీల జీవన విధానానికి వారి భూబాగానికి ఎటువంటి ఇబ్బందులు కలగకూడదు అని షెడ్యూళ్లు ఏర్పాటు చేసినప్పటికి గిరిజనేతరులు విచ్చల విడిగా వలసలు వచ్చి ఏజెన్సీ ప్రాంత%శీ%లో ఉన్న ఆదివాసీలను వారి సాంస్కృతి సాంప్రదాయాలను వారి భూములను విచ్చినం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్, మల్లెల సారయ్య, తుడుం దెబ్బ నాయకులు ఇర్ప రవి,తుర్స కృష్ణ, అలెం లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చీరెల పంపిణీకి షెడ్యూల్ తయారు చేయాలి

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**చీరెల పంపిణీకి షెడ్యూల్ తయారు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. డిఆర్డీఓ, మహిళా సంఘాలతో బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ చీరెలు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కాటారం, భూపాలపల్లి డివిజన్లలో పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగేందుకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లుతెలిపారు. ఇందిరమ్మ చీరెలు పంపిణీ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం ఇచ్చి ఆహ్వానించాలని, ఎలాంటి ప్రోటోకాల్ సమస్య రావొద్దని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో బాలకృష్ణ, డిపిఓ శ్రీలత మహిళా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు



## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి ప్రతిభ పరీక్ష

**నెల్లికుదురు నవంబర్ 19 ( జనం సాక్షి) :** నెల్లికుదురు మండల పరిధిలోగల అన్ని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నవంబర్ 21వ తారీఖున నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నామని మండల శాఖ అధ్యక్షులు యాకన్న, ప్రధాన కార్యదర్శి మర్సకట్లఅనిల్ కుమార్ తెలపడం జరిగింది . మండలంలో గల అన్ని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , యజమాన్యాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మండల శాఖ బాధ్యులు , జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## బదిలీ వర్కర్స్‌కు జనరల్ అసిస్టెంట్ గా పదోన్నతులు

**కాసిపేట నవంబర్ 18 ( జనం సాక్షి )**ముందమర్రి ఏరియాలోని కాసిపేట ఒకటవ గనిలో బదిలీ వర్కర్స్ గా పనిచేసి జనరల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన 14 మంది ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు మేనేజర్ సతీష్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ అందచేశారు.పదోన్నతులు పొందిన ఉద్యోగులు క్రమశిక్షణ తో,నైపుణ్యం తో పనిజేసి సంస్థ కు మంచి పేరు తేవాలని,రక్షణ తో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీనారాయణ, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీశాన్, హిమాలయ,బన్న లక్ష్మన్ దాస్,రాజేందర్, సురేష్,రఘురామ్ పాల్గొన్నారు.నాణ్యత వారోత్సవాల విజేతలకు బహుమతులు ప్రధానం.బొగ్గు నాణ్యత వారోత్సవాలలో భాగంగా ఉద్యోగులకు నాణ్యత పై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలు ఎర్రవెల్లి శంకర్ కు మొదటి బహుమతి,బాలకిషన్ కు రెండవ బహుమతి,సంతోష్ కు మూడవ బహుమతి కాన్సులేషన్ బహుమతి అశోక్ గారికి మేనే జర్ సతీష్,దాగం మల్లేష్, మీనుగు లక్ష్మీనారాయణ అందచేశారు.



# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



రామకృష్ణా పూర్ మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నాయకులు ఘనంగా నిర్వహించారు.



బుధవారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు



చిట్యాల : మండల కేంద్రంలో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**పరకాల, నవంబర్ 19 (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజున మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని వారి సేవలను కొనియాడారు. దేశంలోని పేదలకు భూములను పంచి, నిరుపేదలకు ఇండ్లు కట్టించిన ఘనత ఇందిరా గాంధీది అని అన్నారు. వారి పాలనను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం కోసం అన్ని వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నారని, ప్రతి మహిళ ఆర్థికంగా, శక్తివంతంగా తీర్చిదిద్దడం కోసం అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకృష్ణ, చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి, మడికొండ సంపత్ ,బండి సదానందం, మార్క రఘుపతి గౌడ్ ,బొచ్చు శ్రీధర్ పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ముదిరాజ్ జెండా రెపరెపలాడాలి

### జనగాం జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య

**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 19 (జనంసాక్షి) :** ఈనెల 21న ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం సంద ర్భంగా గ్రామ గ్రామాన ముదిరాజ్ జెండా రెపరెపలాడా లని ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య పిలుపునిచ్చారు. నవంబర్ 21వ తేదీన తెలంగాణముదిరాజ్ మహాసభ ఆవిర్భావదినోత్సవం, ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం పురస్కరించుకొ ని స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివుని పల్లిలో గోడ పత్రిక ఆవిష్కరణ సమావేశానికి తెలంగా ణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన కార్యదర్శి గోరంట్ల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. ఈ సమావేశానికి ముదిరాజ్ మహా సభ జనగామ జిల్లాఅధ్యక్షులు నీల గట్టయ్య ముదిరా జ్ ముఖ్య అతిదిగా హాజరై గోడ పత్రిక ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా నీలగట్టయ్య మాట్లాడుతూ తెలం గాణ ముదిరాజ్ మహాసభ నవంబర్ 21, 2014లో తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షుడు అయిన డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగిందని, గత 68 సంవత్సరాలకు భిన్నంగా తెలంగాణ్ ముదిరాజ్ మహా సభ ఆవిర్భవించిన 11సంవత్సరాల కాలంలోనే ఎన్నో సమస్యలను పరిష్కరించు కోవడం జరిగిందన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా



ను ముదిరాజు లు బలంగా ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దానికోసం ముదిరాజ్ జాతి ఐకమ త్యంగా ఉండాలని ప్రతి గ్రామంలో, మండలాలలో, నియోజకవర్గ స్థాయిలో ర్యాలీలతో, సంబరాలతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు నవంబర్ 21 నాడు ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ భుర్ల శంకర్, శివునిపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రధా న కార్యదర్శి చెన్నూరి వెంకటేశ్వర్లు, ముదిరాజ్ కుల సంఘ నాయకులు చిక్కుడు రమేష్ , కొండ వేణు , పిట్టల శంకర్, బుర్ల కొమురయ్య, ఈశ్వర్, శివలింగం, అనిల్, తిరుపతి , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు మహాసభలు విజయవంతం చేయాలి




**వరంగల్ ఈస్ట్, నవంబర్ 19 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 10,11,12 తేదీలలో నిర్వహించే పిడిఎస్‌యు 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి ఆర్ట్స్ కాలేజ్ సెంటర్లో వాల్ రైటింగ్ ప్రారంభించిన పిడిఎస్యు మాజీ జిల్లా అధ్యక్షులు రాచర్ల బాలరాజుపిడిఎస్యు 23వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, ఈరోజు సుబేదారి ఆర్ట్స్ కాలేజ్ వద్ద వాల్ రేటింగ్ను పిడిఎస్యు నాయకులు కార్యకర్తలు వాల్ రైటింగ్ చేశారు. పి డి ఎస్ యు మాజీ జిల్లా అధ్యక్షులు రాచర్ల బాలరాజు వాల్ రైటింగ్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 10,11,12వ తేదీలలో విప్లవాల కిల్ల వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర 23వ పిడిఎస్యు మహాసభలను విజయవంతం చేయాలని విద్యార్థి మేధావి వర్గాలను ఆయన కోరారు.ఈ సభల విజయవంతం కోసం ఆర్థికంగా హార్దికంగా సకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పిడిఎస్యు అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్ మర్రి మహేష్ జిల్లా నాయకులు అజయ్ రాజేష్ అనిల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో అవగాహన సదస్సు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో బుధవారం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికారులు డిఎస్పి పి.రమేష్ కుమార్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ కే. శ్రీకాంత్ హాజరై, విద్యార్థులు, సిబ్బందికి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, నేర నియంత్రణ, న్యాయ ప్రక్రియపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జె. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. రాజేష్, డాక్టర్ బి. శ్రీధర్ రావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఏ.వేణు గోపాల్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఖానాపూర్ పట్టణ భజరంగ్ దళ్ నూతన కమిటీ ఎన్నిక



**ఖానాపూర్ రూరల్ 19 నవంబర్ (జనంసాక్షి):** ఖానాపూర్ పట్టణ భజరంగ్ దళ్ నూతన కమిటీ ని బుధవారం ఖానాపూర్ వీర హనుమాన్ ఆలయ ప్రాంగణంలో భజరంగ్ దళ్ నిర్మల్ జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్,జిల్లా విద్యార్థి ప్రముక్ తంగలపెల్లి రాజశేఖర్,సమక్షంలో ఏనుకున్నారు.పట్టణ సంయోజక్ గా మల్కిరి సంజయ్,పట్టణ విద్యార్థి ప్రముక్ గా ఎడ్ల సాయి ప్రణీత్,పట్టణ బలోపాసన ప్రముక్ గా లాండేరి రాజు ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జోగు లోకేష్, భూమేష్,సాయి, ప్రతాప్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**బెల్లంపల్లి, నవంబర్ 19, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ హాజరై గృహప్రవేశం చేశారు. కన్నాల గ్రామపంచాయతీలోని దోనేటి లావణ్య రాజమౌళి, అక్కల సుజాత చిరంజీవి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. అర్హులు వారికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేసుకొని ప్రభుత్వం అందించే రాయితీని పొందాలన్నారు. పేదల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, రెండో విడతలో మరింత మంది పేదలకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, ఎంపీడీఓ మహేందర్, ఎంపీవో శ్రీనివాస్, నాయకులు తొంగల మల్లేష్, ముడిమడుగుల మహేందర్, మంద అనిత, ఇప్ప రవి, తోకల మల్లేష్, భరత్, నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

## ఓపెన్ జిమ్ శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**రామకృష్ణాపూర్, నవంబర్ (జనంసాక్షి):** ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాంధారి వనంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో పాటు ఈ ప్రాంత ప్రజలకు జిం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇప్పటికే 600 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధిని ఓర్వలేకనే కొందరు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తప్పవని మరోసారి హెచ్చరించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభివృద్ధి కుంటు పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు పరచడంతో పాటు అభివృద్ధిలో దూసుకుపోతున్నామని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్కే- 1 ఏరియాలో ప్రజల సౌకర్యార్థం శ్మశాన వాటికకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మాజీ మున్సిపల్ చైర్మెన్ జంగం కళ, వైస్ చైర్మెన్ సాగర్ రెడ్డి, నాయకులు రఘునాథ్ రెడ్డి, వొడ్నాల శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులే మనదేశానికి వెలకట్టలేని సంపద

## వారి హక్కులను ప్రతీ ఒక్కరు గౌరవించాలి

## జిల్లా సంక్షేమ అధికారి తుల రవి

**ములుగు ప్రతినిధి,నవంబర్ 19(జనంసాక్షి).** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2025 ను పురస్కరించుకొని "వయోవృద్ధులు స్థానిక మరియు ప్రపంచ చర్యను నడిపిస్తున్నారు. మా ఆశయాలు, మా శ్రేయస్సు మరియు మా హక్కులు" అనే థీమ్ తో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ వారోత్సవాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్జెండర్ల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రి నుండి కలెక్టరేట్ వరకు వయోవృద్ధుల హక్కులు, సంక్షేమం పై అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి తుల రవి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన వయోవృద్ధులు, వివిధ సమన్వయ శాఖల సిబ్బంది ర్యాలీ పూర్తిచేసిన అనంతరం కలెక్టరేట్ ముందు మానవహారం ఏర్పాటుచేసి అంతా వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. మన ములుగు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో వయో వృద్ధులైన తల్లితండ్రులను పట్టించుకోని వారసుల నుండి పట్టాలను రద్దు చేసి మళ్లీ తిరిగి ఆ వయోవృద్ధులైన తల్లితండ్రుల పేరు మీదనే పట్టాలను మంజూరీ చేయడం జరిగిందని అన్నారు. వయోవృద్ధులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అనంతరం వయోవృద్ధుల సంక్షేమ ఫోరం జిల్లా అధ్యక్షులు పాశం రామ్మూర్తి మాట్లాడుతూ మంత్రి, జిల్లా కలెక్టర్ ములుగు జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడం ఎంతో సంతోషకరం అని, వయో వృద్ధుల రక్షణ పోషణ చట్టం ఏర్పాటులో కూడా వారి యొక్క సహకారం ఇదేవిధంగా ఉండాలని కోరారు.జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ తరపున వయోవృద్ధులకు వివిధ అంశాల్లో క్రీడా పోటీలు, కవితా పోటీలు వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని, వీటివల్ల వయోవృద్ధుల శారీరక, మానసిక విధాలుగా సహకరించి ఈ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి శ్రీ తుల రవి కి ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమ ఫోరం ములుగు తరపున ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖ తరపున మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి వయోవృద్ధుల వాడి పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల జిల్లా ఫోరం నాయకులు, డీసీపీవో ఓంకార్, వయోవృద్ధుల శాఖ ఇంచార్జీ నాగేంద్ర, ఎఫ్ఆర్ఓ గణేష్, డిఎంసీ రమాదేవి, డిసిపియు, సి హెచ్ హెల్, సఖి, డిహెచ్ఈడబ్ల్యూ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధిక సాంద్రత పత్తి సాగుతో కూలీల ఖర్చు తగ్గుతుంది

## శాస్త్రవేత్తలు డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 19 (జనం సాక్షి)** పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విద్యాలయం పరిధిలో కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, వరంగల్, కేంద్రీయ పత్తి పరిశోధన స్థానం నాగపూర్ ఆధ్వర్యంలో అమలవుతున్న అధిక సాంద్రత పత్తి సాగు పైన సింగారం గ్రామంలో, ఐనవోలు మండల, కట్కూరి రాములు రైతు పత్తిలో క్షేత్ర స్థాయి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం కె.వి.కె. కోఆర్డినేటర్ డా . ఎస్. బిందు మాధురి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సేద్య విభాగం శాస్త్రవేత్త డా. సిహెచ్. సౌమ్య మాట్లాడుతూ మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి పంటను సాగు చేయడం వలన కూలీల ఖర్చు, పంట కాలం తగ్గుతుందని, ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు, కావున రైతులు ఈ పద్ధతిలో పత్తి సాగు చేయాలని సూచించారు, ఈ అధిక సాంద్రత పత్తి లో తీసుకోవాల్సిన యాజమాన్యం పద్ధతులు మరియు వరంగల, హసంకొండ జిల్లాల్లో 625 ఎకరాలులో సాగు చేస్తున్నారు అని తెలి పారు. తర్వాత సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డా. రాజు మాట్లాడుతూ అధిక సాంద్రతలో పత్తి సాగు చేయడం వలన గులాబి రంగు పురుగు ఉధృతి నుండి పంటను కాపాడుకోవచ్చని, దీని నివారణకు రైతులు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని తెలిపారు. తర్వాత రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రీయ సలహాలను మరియు సమాధానాలు అందించారు. రైతు కట్కూరి రాములు పత్తి క్షేత్రాన్ని అందరూ సందర్శించారు. ఈ పద్ధతిలో పత్తి సాగు చేయడం వలన అధికంగా దిగుబడి రానుం దని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాశి విత్తన సంస్థ టెరిటరీ మేనేజర్ రాజి రెడ్డి, సేల్స్ ఆఫీసర్ రాము, నాగరాజు, కె.వి.కె యంగ్ ప్రొఫెషనల్ హర్ష రెడ్డి, సాయి చంద్ ఇతర ఇతర రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనృసింహుడికి శాంతి కళ్యాణం



**మంగపేట నవంబర్ 19(జనంసాక్షి)** రెండవ యాదగిరి గుట్టగా సుప్రసిద్ధి చెందిన స్వయంభువు మల్లూరు క్షేత్రంలో కొలువుదీరిన శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామివారికి శాంతి కళ్యాణం ( మాస కళ్యాణం) నిర్వహించిన ఆలయ అర్చకులు. బుధవారం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి, అమ్మవార్లకు శాంతి కళ్యాణ (మాస కళ్యాణం) ఘట్టాన్ని ఆలయ అర్చకులతో నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రేవెల్లి మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, కారంపూడి పవన కుమారాచార్యులు, ఏడునుతుల ఈశ్వర్ చంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ అనిపెద్ది రాజీవ్ నాగశర్మ, ఆలయ సిబ్బంది సీతారాములు, సుదీర్పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**కాటారం నవంబర్ 19( జనం సాక్షి ):** కాటారం మండలం ఓడిపిల వంచ గ్రామంలో గాడిపెల్లి బానయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలోపాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరమర్శించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలోజోడు శ్రీనివాస్, రామిల్ల కిరణ్, చిట్యాల సమ్మయ్య,నరివేద్ది శ్రీనివాస్, గాలి సడవలి, చీమల వంశీ, జాడి శ్రీశైలం, శ్యామ్ సుందర్, జాగిరి మహేష్, రాజేంద్రప్రసాద్, అత్కూరి శంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**గంగారం నవంబర్ 19 (జనం సాక్షి)** గంగారం మండలంలోని కోమాట్లగూడెం లో ఏర్పాటు చేసిన,జిసిసి,ఆధ్వర్యంలో ధాన్యం వారి,కొనుగోలు కేంద్రాన్ని,పీఏసీఏస్ ద్వారా మక్కజొన్నల కేంద్రాన్ని బుధవారం గంగారం తహసిల్దార్ బాలకిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి,మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కు అమ్ముకోవలని, మొక్కజొన్నకు క్వింటాకు 2400,వరికి క్వింటా 2,369 మరియు గ్రేడ్-వరి క్వింటాలుకు 2,389,తో పాటు వరికి క్వింటాకు రాష్ట్ర ప్రభ్నుత్వం అందించే 500 బోనస్ పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో,జిసిసి మేనేజర్,దేవ్, ఏఈఓ కిషోర్, సెంటర్ ఇన్చార్జ్ శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గిరగాని శంభయ్య, ముడిగ పోతయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్థలం కేటాయింపుకై తాసిల్దారికి వినతి పత్రం అందజేత



**చిట్యాల, నవంబర్ 18 ( జనం సాక్షి):** మండలంలోని కైలా పూర్ గ్రామానికి చెం దిన స్నేహ పరస్పర సహాయక - సహకార పొదుపు పరపతి సంఘం ఆధ్వర్యంలో తహ సిల్దార్ ఇమామ్ బాబా షేక్ కు వినతి పత్రం అందజేశారు. పరపతి పొదుపు సంఘం భవన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు ఆవుల భాగ్యలక్ష్మి, ప్రధానకార్యదర్శి చింతల శ్రావణి, కోశాధికారి మేకల పద్మ పాల్గొన్నారు.

# మీడియా మిత్రులకు క్రికెట్ టోర్నమెంట్

నూగూర్ వెంకటాపురం నవంబర్ 19(జనం సాక్షి ):-ములుగు జిల్లాలో మీడియా మిత్రులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ శబరిష్ పత్రిక ముఖంగా తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ ఆడే వారు టీం ను తయారు చేసుకొని 10 మండలాల వారిగా 10 టీం లతో జిల్లా కేంద్రం లో తంగేడు మైదానం లో హాజరు కావాలని అన్నారు. మండలాల్లో సంబందించిన మీడియా మిత్రులు ఎంత మంది ఉన్నారో తమ టీం లతో మాకు తెలపాలని అన్నారు. మీడియా మిత్రులు వారి టీం లతో పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు.

## నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న పకృతి వైద్య కేంద్రాలపై చర్యలు తప్పవు

### డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రకాష్



**ఖానాపురం, నవంబర్ 19 (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ఖానాపురం మండల కేంద్రంలోని నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న ఆయుర్వేద మూలికా వైద్యం, ప్రకృతి వైద్య కేంద్రాలుగా కొనసాగుతున్న అన్ని కేంద్రాలను జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ స్థానిక వైద్యాధికారి జ్యోతి. తనిఖీ చేశారు. బుధవారం ఖానాపురం మండల కేంద్రంలో తనిఖీ అనంతరం జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యశాల,ప్రకృతి వైద్యశాల మూలిక వైద్యం లాంటి కేంద్రాలు నడపాలంటే తగిన విద్య అర్హత,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ తప్పక కలిగి ఉండాలని, నాటు వైద్యం చేయరాదని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ నిబంధన ప్రకారం లేని వాళ్ళు వైద్యం వెంటనే ఆపేయాలని, బోర్డులు వెంటనే తీసివేయాలని తెలిపారు. బోర్డులు పెట్టి వైద్య చికిత్సలు జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ద్వేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది.

## కొండాయి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల పర్యటన

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు



**ఏటూరునాగారం, నవంబర్ 19(జనంసాక్షి):** గత వరదల కారణంగా ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరిగిన విషయం తెలిసినదే దాన్ని దృష్టిలో పెట్టుకొని మంత్రి సీతక్క, కలెక్టర్ ఊరును షిఫ్ట్ చేద్దామనుకుంటే గవర్నమెంట్ కు సంబంధించిన, దొడ్ల గ్రామంలో ఉండడంతో దొడ్ల గ్రామస్తులు అంగీకరించడం లేదు గానుక కొండాయి గ్రామస్తులు అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తే ఇక్కడే నిర్మాణం చేపట్టుకుంటామని తెలియజేసినారు. ఈ విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకుళ్ళి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని చెప్పినారు. అదేవిధంగా 50 లక్షల రూపాయలతో జంపన్న వాగు పై రోడ్డును నిర్మాణం త్వరలో చేపడతానని అన్నారు. కొండాయి గ్రామానికి గ్రామస్తులకు కష్టకాలంలో ఉన్నప్పుడు మంత్రి సీతక్క ఎనలేని సేవ చేసినారని తెలియజేసినారు. అలాంటిది మీరు కష్టకాలంలో ఉంటే సీతక్క చూసుకుంటా ఉండదని మీకు తప్పకుండా న్యాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా నాయకులు డబ్బకట్ల సత్యనారాయణ, గంపల శివకుమార్, ఉప సర్పంచ్ మహేష్, సర్దార్, ఠాగూర్, తిప్పనాపెల్లి రవీందర్, కమలక్క, తాటి పార్వతీర్, కౌసల్య, సుదర్శన్, మహేష్, నాగార్జున్, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో ఆంగ్ల భాష నైపుణ్యాలను పెంపొందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 19 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న టువంటి ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థులకు ఆంగ్లభాష నైపుణ్యాలను పెంపొం దించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. బుధవారంలెట్స్ ఎన్రిచ్ అవర్ ఇంగ్లీష్ అనే 30 రోజుల కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ హనుమకొండ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్ ఒక మాడ్యుల్ రూపొందించి 14 మండలాల లోని కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ కి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారం భించారు. 30 రోజుల్లో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థులు మాట్లాడడం , చదవడం నైపుణ్యాలను పెంపొందించడం కోసం రూపొందించినటువంటి మాడ్యూల్ బుధవారం కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఆంగ్లంలో సులభంగా మాట్లాడేటటువంటి యాక్టివిటీస్ ఇందులో చేర్చడం జరిగిందని అలాగే ఇట్టి మాండ్యుల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ ఉపయోగించి హనుమకొండ జిల్లా లో అత్యుత్త మమైనటువంటి ఫలితాలను తీసుకొని రావా లని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ , జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ డాక్టర్ బందారు మన్మోహన్ మాడ్యూల్ రూపకర్తలైనటువంటి రోజా రాణి, శ్రీమతి పద్మావతి, పండరీ వాసు, కోలా రవికుమార్, సంపత్ మహిపాల్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు తొర్రూరు విద్యార్థిని ఎంపిక



**పాలకుర్తి, నవంబర్ 19 (జనంసాక్షి):** పెద్దపల్లి జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు, మండలంలోని తొర్రూరు జెడ్పీఎస్ఎస్ విద్యార్థిని పసులాది హరిక ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెనుగొండ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ నెల 18న వరంగల్ జిల్లా కేంద్రంలోని ఓ సిటీ మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి 3 జట్టుకు జరిగిన ఎంపిక క్రీడల్లో హారిక ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని తెలిపారు. రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ 14 విభాగంలో ఈ నెల చివరి వారంలో పెద్దపల్లి జిల్లా లో జరుగనున్న వాలీబాల్ పోటీలకు హరిక ఎంపిక కావడం పట్ల పీఈటీ కూటికంటి శీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## లారీ డ్రైవర్లురోడ్డు భద్రత పాటించాలి

### ఎస్సై పవన్ కుమార్



**మహదేవపూర్ నవంబర్ 19 (జనంసాక్షి):** లారీ డ్రైవర్లు డ్రైవింగ్ చేసిన సమయములోనిర్లక్ష్యం చేయకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని బుధవారంరోజున పలు అంశములపై లారీ డ్రైవర్లకు మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ .అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. మంగళవారం సాయంత్రం మహదేవపూర్ మండలకేంద్రంలో లారీప్రమాదముతో జరిగిన అంబేద్కర్ విగ్రహన్ని దృష్టిలో పెట్టుకొని మహాదేవపూర్ మండలంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీలకు వచ్చేలారీ డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ నియమాలను పాటిస్తూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అతివేగముగా వాహనం నడపకూడదు. మద్యం సేవించి నడపకూడదుఅని నడిపినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడునని రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలనుపాటిచలని పాటించనిలారీ డ్రైవర్ల పై చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## సెయింట్ ఆగ్నెస్ పాఠశాలలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవం




**డోర్నకల్, నవంబర్ 19(జనంసాక్షి):** డోర్నకల్ లోని స్థానిక సెయింట్ ఆగ్నెస్ పాఠశాలలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా టీచర్స్ ని పూలు మరియు శాలువాలతో సత్కరించి వారందరి చేత కేకు కట్ చేయించారు. అలాగే పాఠశాల టీచర్స్ వేసిన డ్యాన్స్ అందరినీ అలరింప చేశాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హెలెన్ రాణి మాట్లాడుతూ పురుషులు సమాజంలో ఎంతో ముఖ్యమైన, తండ్రి, అన్నయ్య, భర్త,స్నేహితుడు, వంటి పలు పాత్ర పోషిస్తున్నారు. అలాగే కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలుస్తున్నారు. అందుకనే వారి శ్రమ, ప్రేమ, బాధ్యతలను గుర్తించి వారికి కృతజ్ఞత తెలపడానికి ఈ రోజున మెన్స్ డే ని జరుపుకుంటున్న ప్రతి జెంట్స్ టీచర్స్ ని విద్యార్థిని విద్యార్థుల కుటుంబంలోని ప్రతి తండ్రిని, అన్నని , మనసు పూర్తిగా అభినందిస్తున్నాను అని అన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రవేట్ విద్యాసంస్థలలో ఉచిత విద్యను అందించాలి : పిడీఎస్యు



**నిర్మల్ నవంబర్ 19,(జనంసాక్షి):** జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రింట్, ఎల క్ట్రానిక్ మీడియా వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సింగర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థలలో పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా పిల్లలకు పూర్తిగా ఉచిత విద్య అందించాలని జిల్లా విద్యాశాఖ నుంచి జీవో ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అమలు పరచడం లేదు దీనిపైన డివో దృష్టి సాధించి వారి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారి పిల్లల కు ఉచిత విద్య ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్ని ప్రభుత్వాలు మారినా పత్రిక విలేక రుల పిల్లలకు ఉచిత విద్య అందించలేకపోవడం చాలా బాధాకరమని, సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే పత్రిక విలేకరుల పిల్లలకు పూర్తి ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు.

## ముల్కనూరులో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి, నవంబర్ 19 (జనంసాక్షి):** మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో బుధవారం అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుల చిట్టెంపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి దీపప్రజ్వలన చేసి శ్రద్ధాంజలి ఘటించారు. తరువాత నేతలు కలిసి జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ పేదరిక నిర్మూలన,దేశ బలపరచడంలో చేసిన సేవలు అపారమని చెప్పారు. బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి ఆమె అమలు చేసిన కార్యక్రమాలు నేటికీ ప్రజలకు గుర్తుండేలా ఉన్నాయని పేర్కొన్నారు.

## జూకల్ పాఠశాలను సందర్శించిన విద్యా అధికారులు



**చిట్యాల, నవంబర్ 19 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జూకల్ ప్రభుత్వ పాఠశాలలను, బుధవారం వరంగల్ జిల్లా డిఐఈటి ప్రిన్సిపాల్ అబ్దుల్ ఐ ,భూపాలపల్లి జిల్లా సీఎంఓ రమేష్ ఆకస్మికంగా సందర్శించారు. స్పెషన్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహిస్తున్న పరిశుభ్రత, పర్యావరణ సదుపాయాలు, విద్యార్థుల భద్రత చర్యలు , తరగతి గదులు,పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ చర్యలకై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పాఠశాలలో అమలు చేస్తున్న విద్యార్థులకు సురక్షితమైన ఆరోగ్యకరమైన వాతావరణం అందించడంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు చేశారు.

## అధైర్య పడద్దు అండగా నేనున్నా

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**మల్హార్, నవంబర్19(జనంసాక్షి):** మండలం లోని రుద్రారం గ్రామంలో అప్పల ఐలయ్య ఇటీవల విద్యుత్ షాక్ తో చనిపోయారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మల్లారం గ్రామంలో చాట్లపెల్లి పురుషోత్తం మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. అధైర్యపడద్దు అండగానేనున్నా అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాస రావు, మాజీ పాక్స్ చైర్మన్ చెప్యాల రామారావు, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, సుంకు రాము,రుద్రారం మాజీ సర్పంచ్ పగడాల ధనలక్ష్మి, పులిగంటి రాములు, హరిప్రసాద్, రాజబాబు, పగడాల రాము, మధుకర్ పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లో రాణించాలి

- ప్రజా ప్రతినిధులుగా ఎదగాలి
- స్థానిక సమస్యలపై పోరాడాలి
- యువతే దేశానికి వెన్నెముక
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్






**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 19(జనంసాక్షి):** ఈరోజు హంటర్ రోడ్ సత్యం కన్వె న్షన్ హాల్ లో వరంగల్ పార్లమెంట్ బీజేవైఎం కార్యకర్తల విస్తృత స్థాయి స మా వేశం బీజేవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుందే గణేష్, మాజీ శాసనసభ్యులు మార్తనేని ధర్మారావు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే యువశక్తి కలిగిన దేశం మన భారతదేశం, యువత రాజకీయాల్లో రాణించడం అనేది సమాజానికి చాలా ముఖ్యం, ఎందుకంటే వారు దేశ భవిష్యత్తును ప్రభావితం చేయగలరు. యువత తమ అభిప్రాయాలను ఏర్పరచుకోవడం, విద్యార్థుల సమస్యలపై, నిరుద్యోగులకు బాసటగా, ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉండటం, మరియు చురుగ్గా రాజకీయ ప్రక్రియల్లో పాల్గొనడం ద్వారా ఇది సాధించవచ్చని అన్నారు.కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ అడ్డగోలుగా హామీలు ఇచ్చిందని, ఆ హామీలను ప్రాక్టికల్‌గా అమలు చేసే పరిస్థితి లేదని గంట రవికు మార్ స్పష్టం చేశారు. ఆదాయ వనరులు పెంచుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వైఖరితో రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక లక్ష్యాలతో యువత రాజకీయాల్లోకి రావాలని, ఎన్నికలప్పుడే కష్టపడితే రా జకీయాల్లో రాణించలేమని చెప్పారు. ప్రజాప్రతినిధులకు హాలీడేస్ ఉండవని, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటేనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీజేవైఎం అధ్యక్షు లు పిట్టల భరత్ బీజేవైఎం రాష్ట్ర, జిల్లా పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్స్‌ను బాధితులకు అందజేసిన ఎస్సై



**మహదేవపూర్ నవంబర్19 (జనంసాక్షి):** పోగొట్టుకున్న మొబైల్స్ ను బాధితులకు తిరిగి అందజేసిన ఎస్సై పవన్ కుమార్. మహదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన మామిడాల పోషలు. పెద్దంపే ట గ్రామానికి చెందిన బీసుల శ్రీనివాస్ లఅను ఇద్దరి వ్యక్తుల మొబైల్స్ పోగొట్టుకున్నమని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు సి ఈ ఐ ఆర్. పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ఫోన్లను గుర్తించి వారికి అంద జేయడంజరిగిందని ఎస్సై అన్నారు.

# బాలబాలికల అవగాహన సదస్సు

**నర్సంపేట నవంబర్ 19 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణం లోని విజ్ డమ్ పాఠశాలలో "స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్", "ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థ" ల ఆధ్వర్యంలో "ప్రపంచ బాలల వేధింపుల నివారణ దినోత్సవం, 19,నవంబర్" సందర్భంగా బాలబాలి కలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్/ప్రిన్సిపాల్ సయ్యద్ జావిద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వా హకులు "బెజ్జంకి ప్రభాకర్" బాలలను ఉద్దేశించి మాట్లాడుచు బా లల వేధింపులు లేని నూతన సమాజాన్ని నిర్మించడానికి సమాజం లోని ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సమాజంలో బాలల, ముఖ్యంగా బాలికల పైన నిత్యం వేధిం పులు జరగడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. బాలల పైన లైంగిక ంగా, శారీరకంగా వేధింపులు, రకరకాలుగా జరిగే హింస లను వ్యతిరే కించాలని కోరినారు. బాలబాలికలు దయిర్యంగా సమస్యలను ఎదిరిం చాలని, ప్రతిఘటించాలని తెలిపారు. బాలల పైన వేధింపులు, హింస లు జరిగినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ –1098 మరియు పోలీస్ –100 టోల్ ఫ్రీ నంబర్స్ కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి రక్షణ పొందాలని తెలియజేశారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రాజేంద్రప్ర సాద్ మాట్లాడుచు ప్రస్తుతం సమాజం లో బాలల పైన జరు గుతున్న వేధింపులు, రకరకాల హింసల గురించి వివరించినారు. ఇంకా ఈ కా ర్యక్రమంలో కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వా హకులు గిరగాని సుదర్శన్ గౌడ్, ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షు లు బోయిని వెంకటస్వామి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడ మిక్ చీఫ్ అడ్వైసర్ నాజియా ఇక్బాల్,ఉపాధ్యాయులు హారిక, సుకన్య, అరుణ, ఎన్ సిసి ఇంచార్జి ప్రశాంత్ మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి ఆలయం హుండీ ఆదాయం 65 లక్షల 93వేలు



**వరంగల్ బ్యూరో, నవంబర్ 19 (జనంసాక్షి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాం చిన శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీలు విప్పి లెక్కింపు జరుపగా రూ౹౹ 65,93,481=00 (ఆరవై ఐదు లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల ఎనభై ఎక్క రూపాయలు) ఆదాయం సమకూరినది. అట్టి ఆదాయము యూనియన్ బ్యాంక్, కె.ఎం.సి బ్రాంచినందు జమచేయనైనది. విదేశీ కరెన్సీ 2483 యూ.ఎస్.ఏ డాలర్లు, 55 ఆస్ట్రేలియా డాలర్లు, 10 సింగపూర్ డాలర్లు, 15 యూ.ఏ. ఈ దిరమ్స్ మరియు 3 ఖతర్ సెంట్రల్ బ్యాంక్ రియాల్స్ లభించారు. హుండీలో వెళ్ళినటువంటి మిశ్రమ బంగారం మరియు వెండి తిరిగి హుండీలో వేయనైనది. ఈ హుండీ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం, కురవి కార్యనిర్వహణాధికారి శ్రీ సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ డా౹౹ బి. శివసుబ్ర హ్మణ్యమ్, ధర్మకర్తలు టి. వీరన్న, శ్రీ కటకం రాములు, శ్రీమతి నార్ల సుగుణ, మోతుకూరి మయూరి, శ్రీ జారతి వెంకటేశ్వర్లు, తొగరు క్రాంతి, మూగ శ్రీనివాస్ రావు, ఈ.ఓ ఏ.సి శ్రీమతి రామల సునీత మరియు ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు మరియు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి మరియు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి అధ్యక్షులు శ్రీ జి. నవీన్ ఆధ్వర్యంలో సభ్యులు 100 మంది మరియు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్య నారాయణ తదితరులున్నారు. సాయంకాలం కార్తీక దీపోత్సవం కార్యక్రమం సందర్భంగా ఈ. ఓ , నారీమణులు దీపోత్సవం నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భక్తులను ఎంతగానో ఆకర్షించింది.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

## చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ (సఖి సెంటర్ ) నిర్వాహకులు స్రవంతి, మౌనిక



**మంగపేట నవంబర్ 19 (జనంసాక్షి):** మండలంలోని కమలాపురం జెడ్పి పాఠశాలలో బుధవారం చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ( సఖి సెంటర్) ములుగు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు గుడ్ టచ్– బ్యాడ్ టచ్ , బాల్యవి వాహాలు, బాలికల రక్షణ చట్టం (ఫోక్సో) చైల్డ్ హెల్ప్ లైన్ 1098, వంటి అం శాలపై అవగాహన కల్పించారు. బుధవారం పాఠశాల ఇన్చార్జ్ ప్రధా నోపాధ్యాయుడు ఉప్పతల ప్రసాద్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ( సఖి సెంటర్) నిర్వాహకులు స్రవంతి, మౌనిక లు సమాజంలో బాలికలు వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, అనుమానాస్పద పరిస్థితుల్లో ఎలా స్పందిం చాలి వెంటనే ఎవరికి చెప్పాలి అనే విషయాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వారు వివరించారు. ఏదైనా ప్రమాదం లేదా అసౌకర్యం ఎదురైన ప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసుల కు వెంటనే తెలియజేయాలని అలాగే సమాజంలో బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని వారు విద్యార్థులకు సూచించారు. కార్యక్ర మంలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ములుగు (సఖి సెంటర్) నిర్వాహకులు స్రవంతి, మౌనిక, ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయులు నరేస్, నాగలక్ష్మి, బులక్మి, నాగమ్మ, రాజేశ్వర్ రావు లు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు



**మహదేవపూర్ నవంబర్ 19 (జనంసాక్షి):** భారతదేశ ప్రథమ మహిళ స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళ భారతరత్న దేశసేవకైతన జీవితాన్ని పేద ప్రజలకు అంకితంచేసినమహనీయురాలు స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మహదేవ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఘనంగా జరుపుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదినం వేడుకల్లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు ముఖ్యఅతిథిగా హాజరై మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.

# కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

## వృద్ధులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత

## జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 19 (జనంసాక్షి) :**వయో వృద్ధులను మనందర ం గౌరవించుకోవడం మన బాధ్యత అని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరె న్స్ హాలు లో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంను జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డీఆర్వో వై. వి.గణేష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటుందని అన్నారు. వయో వృద్ధులను గౌరవించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ సెంటర్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హను మకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, అడిష నల్ డిఎంహెచ్ వో మదన్ మోహన్ రావు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, సీడీపీఓలు విశ్వజ, స్వ రూప, ఉమ, సూపర్వైజర్స్, ఎఫ్ ఆర్ వో రవికృష్ణ, ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనితా రెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీ ణ్ కుమార్, డిజేబుల్ హాస్టల్ వార్డెన్ శ్వేత, ఉష, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తేజశ్వి, రజిత, రాజేష్,స్టాఫ్ నర్స్ సుమలత ,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ ప్రభాకర్ రెడ్డి, రామమూర్తి, నర్సయ్య,నర్సింహులు, సమ్మయ్య, అసోసియేషన్ దేవాచారి,యుగేందర్, రాజేందర్, పీఎల్ఎన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో స్వేరో విద్యార్థి రాష్ట్ర నాయకుడు మృతి

- నీరుకుళ్ళ లో పసుల శివకు కన్నీటి వీడ్కోలు....
- కన్నీర మున్నీరైన స్వేరోస్ కుటుంబ సభ్యులు.....



**ఆత్మకూర్, నవంబర్ 19 (జనం సాక్షి) :** ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామం వాస్తవ్యులు దళిత బహుజనుల విద్యార్థుల చదువుల కోసం పాటుపడిన, స్వేరో వ్యవస్థాపకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ప్రధాన అనుచరులు స్వేరో పసుల శివ అనారోగ్య కారణంగా అకాల మరణం గ్రామ ప్రజలను కలచివేసింది. విద్యార్థుల పట్ల శివ చేసిన సహాయ సహకారాలు అపారమైనవని అనంతమైనవని వర్ణించుకోవడానికి మాటలు చాలని సేవలు చేశారని గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరుగా విలపించుచున్నారు. ఆనతి కాలంలోనే అఖండ శిఖరాలు అధిరోహించిన పసుల శివకు ఎవరు సాటి రారని తలపోసుకుంటున్నారు. ఈ అంతిమయాత్రలో స్వేరో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శ తుప్పరి నరసింహ స్వామి తో పాటు దళిత సంఘ నాయకులు విద్యార్థి మేధావులు గ్రామ ప్రజలు అందరు పాల్గొని అందరు పాల్గొన్నారు.

## కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో పరిచారికగా శశాంక్ భరద్వాజ్ నియామకం



**భీమదేవరపల్లి, నవంబర్ 19 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఉన్న కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఖాళీగా ఉన్న రెగ్యులర్ పరిచారిక పోస్టు భర్తీ ప్రక్రియ ముగిసింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ మార్గదర్శకాల మేరకు నోటిఫికేషన్ జారీ చేసి సెలెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వ్రాత మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన కొండూరి శశాంక్ భరద్వాజ్‌ను పరిచారికగా నియమిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం శశాంక్ భరద్వాజ్ బుధవారం దేవస్థానంలో తన పదవిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహక అధికారి పి. కిషన్‌రావు ఆయనకు నియామక పత్రాలను అందజేశారు. దేవస్థాన సేవల పట్ల నిజాయితీగా, భక్తిశ్రద్ధలతో పనిచేయాలని ఈఓ పి. కిషన్‌రావు శశాంక్ భరద్వాజ్‌కు సూచించారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లలో అనర్హులకు నో ఛాన్స్

సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి శాసనసభ్యులు సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశం కోసం జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. పటేల్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. భారత దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భారత దేశ స్వేచ్ఛ కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ తపించేవారని అన్నారు. కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్, అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, కార్యక్రమ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన సభ్యులు కన్నం యుగదీశ్వర్, తాటికొండ రవి కిరణ్, గాలిఫ్, వాలంటీర్లు, మహిళా సంఘం సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధుల పట్ల అభిమానం, ఆదరణ చూపాలి

సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి బి రాజమణి మాట్లాడుతూ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వారోత్సవాలు నిర్వహించామని, ఆ కార్యక్రమాలలో వయోవృద్ధులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.

జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వయోవృద్ధుల సమస్యల పట్ల ప్రత్యేక ద్రుష్టి సారించి వాటి పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారని జిల్లా సంక్షేమ శాఖ అధికారినితో, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, సిడిపిఓలు, సూపర్వైజర్లు, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు, జిల్లాలోని పలు వయోవృద్ధుల అసోసియేషన్ ప్రతినిధులు మరియు వయోవృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీకి ఫోన్లో హరీష్ రావు పరామర్శ

**చెన్నారావుపేట, నవంబర్ 19 (జనం సాక్షి):** మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జల్లి గ్రామానికి చెందిన జక్క అశోక్ ను మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు బుధవారం ఫోన్ లో పరామర్శించారు. అశోక్ తండ్రి జల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ద్వారా తెలుసుకొని స్వయంగా ఫోన్ చేసి పరామర్శించారు. అలాగే తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మీ

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



పాలకుర్తి, నవంబర్ 19(జనంసాక్షి) పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకం ఉందని. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఈ చెక్కులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు రూ. 19 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అదే విధంగా కొడకండ్ల మండలంకు చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ.9 లక్షల చెక్కులను ఆందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు ఉన్నారు.

**ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పెన్నిది**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిదని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో పేదలకు చికిత్స కోసం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే అధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తుందన్నారు. నియోజక వర్గంలో 110 మంది లబ్ధిదారులకు రూ.38 లక్షల 12 వేల 500 సహాయ నిధి చెక్కులను అందించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఆధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల-భాస్కర్. జలగం కుమార్. వీరమనేని యా కాంతరావు. గాదపాక భాస్కర్. చిలువేరు సంపత్. పార్టీ ముఖ్య నాయకులు. లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

- నాగ రమేష్
- నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం చేసిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్...



**మంగపేట నవంబర్ 19 (జనంసాక్షి) :** మండలంలోని కమలాపూర్, తిమ్మంపేట గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు బుధవారం శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ బాధిత కుటుంబాలకు చెరో 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. తిమ్మంపేట గ్రామానికి చెందిన గడదాసు పూర్ణ చందర్ ఇటీవల అనారోగ్య సమస్య తో మరణించాడు. అలాగే కమలాపురం గ్రామంలో ఇటీవల ఇసుక లారీ ప్రమాదంలో చనిపోయిన బాలకృష్ణ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో తుక్కని శ్రీనివాస్, యగ్గడి అర్జున్ , యలవర్తి శ్రీనివాస్, చిలకమర్రి రాజేందర్, డీజే రాజేష్, పూసల నర్సింహా రావు, మునిగేల నరేష్, పగడాల వెంకటరెడ్డి, ఇట్టబోయిన సాంబయ్య, జాడి రవి, గంగుల శ్రీను, ఆకుల ప్రభాకర్, సంతోష్, బాడిశ నవీన్ ఇందారపు రమేష్, గుగులోతు తిరుపతమ్మ, మాలోత్ అరుణ, వెంకన్న, సత్యం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కేబినెట్ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి

- 42% బీసీ రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే
- రాజ్యాంగ సవరణనే సరైన పరిష్కారం
- గండి వీరేందర్ గౌడ్



**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 19 (జనం సాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో న్యాయపరమైన అడ్డంకులను కారణంగా చూపిస్తూ, పాత రిజర్వేషన్ పద్ధతిని కొనసాగించాలని మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని పునః సమీక్షించాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. న్యాయపరమైన సమస్యలు ఉన్నప్పటికీ, 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, అప్పటి కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 9న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని చేసిన ప్రకటనను స్మరించుకుంటూఇప్పుడూ తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న బీసీ రిజర్వేషన్ సమస్యపై కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలతో, ప్రజాసంఘాలతో చర్చలు జరిపి రాజ్యాంగ సవరణ ద్వారా 42% రిజర్వేషన్లను సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని గండి వీరేందర్ గౌడ్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించి, అనంతరం ఢిల్లీలో ప్రధానమంత్రి మరియు రాష్ట్రపతితో భేటీకి అపాయింట్మెంట్ కోరాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బిల్లును ఆమోదింప చేయాలని ఆయన సూచించారు. స్వల్ప రాజకీయ సమన్వయంతో సాధ్యమయ్యే ఈ ప్రక్రియను, రాజకీయ పార్టీలు ప్రజల ప్రయోజనం కోసం పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రం, దేశవ్యాప్తంగా బీసీల తిరుగుబాటు తప్పదని గండి వీరేందర్ హెచ్చరించారు. త్వరలోనే ఈ సమస్యపై ఉద్యమ సంఘాలు, రాజకీయ పార్టీలతో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## కేవైసీ పేరుతో 27 లక్షల మంది కూలీలను తొలగించిన ప్రభుత్వం

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య**




**నర్సంపేట నవంబర్ 19 (జనం సాక్షి) :** కేవైసీ డిజిటలైజేషన్ పేరుతో 27 లక్షల మంది కూలీలను తొలగించడం గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడవటమే అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట లోని స్థానిక కార్యాలయంలో నమిండ్ల స్వామి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూఉపాధి చట్టాన్ని కాపాడుకోవడానికి గ్రామాలలో ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారిచే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్రామ గ్రామాన కూలీలందరూ సంఘటితంగా ఉద్యమాన్ని చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా నాయకులు శారద ఇస్లావత్ రవి నాయక్. .ఈ రెల్లి రామచందర్. తదితరులు పాల్గొన్నారు